రాగం : తాళం : గానం :

రచన : డా॥ తిరుమల శ్రీనివాసాచార్య సంగీతం : కె. రామాచారి

# 63. వలపు

ప॥ వలపుతోటలో పువ్వులు రువ్వే వన్నెకాడా

ఈ అందం చందం బంధం నీదే అందుకోరా ॥ వలపు ॥

చ॥1 మిలమిల మెరిసే వెన్నెలలోన కిలకిల నవ్వే కలువనురా

నిండు పున్నమి చంద్రుడనీవే నీవు లేనిదే నిలువనురా

నేలకు నింగికి తేడా లేదు నిర్మల ప్రణయంలో

నీవూ నేనూ ఒకటే కాదా జీవనరాగంలో ॥ వలపు ॥

చ॥2 జలపాతంలా గలగల పారే జవరాలిని కానా

జలనిధి నీవై నన్ను దాచుకో కలకాలం నీలోన

దూరాలన్నీ కరిగిపోవులే ప్రేమసుధాధునిలో

అలలం కాదా మనమిద్దరము అనురాగాంబుధిలో ॥ వలపు ॥